# సంపంగి తోట

## నామిని సుబ్రమ్మణ్యం నాయుడు

రా(త్రంతా గాలి బలే తోలింది. ఆ గాలికి చినుకులు గాని రాలి వుంటే- ఇక్కడ పడవలసిన చినుకు అక్కడ పడి వుండును. - ని(ద్ర లేచిన నీల ఈ మాదిరిగా అనుకుంటూ వుండగానే మళ్ళీ గాలి తోలింది. వీధిలోని దుమ్ము రేగి పక్కనే బండపై పడుకొని వుండిన ఆమె దుప్పటి పైన రాలింది. దుమ్ము రేగినప్పుడే, ముక్కుల గుండా, తెరిచి వుంచిన నోటిగుండా నిండికి గాలి పీల్చబోవడంతో ఆమెకు దగ్గు రాబోయింది. దగ్గొచ్చినపుడు దగ్గేసివుంటే ఆమెకు నిమ్మళంగా వుండును. సమాలించుకున్నందువల్ల ఎదలో ఆమెకు వూపిరాడింది గాదు. కొంచేపటికి తేరుకొని, దుమ్ముతో నిండిన దుప్పట్ని శబద్దం జేస్తా యిదిలించ కుండా, మెల్లంగా తీసి వారగా పెట్టి గొంతు కూర్చొనింది.

బండ పక్కన్నే నులక మంచం వేసుకొని ఒళ్ళు తెలవని ని(ద్రలో వుండిన సిద్దమనాయుడ్ని జూసి, 'పెళ్ళాన్ని పక్కలో యేసుకొని ఒకరికి యిద్దరు బిడ్డల్ని కవడం తెలిసింది, ఈ మొగోడికి! లోకాన యింత గాలి తోలతా (వీస్తా) వుంటే - ఈ మనిషి అమ్మకూ అబ్బ(య్య)కూ చక్కంగా పుట్టినోడైతే - యింత మొద్దు నిద్దర పోవునా? ఏ జలమలో ఏ పాపం జేస్తినో ఈ జెలమలో అనుబోగిస్తా వుండాను.' అనుకొని మదన పడింది.

సిద్దమనాయుడి మంచానికి ఎగుదల ఒకే మంచం మీద కేశవులు నాయుడు, ఆయన పెళ్ళాం సరోజా - దిగులూ బయమూ లేకుండా ని(దపోతా వుండారు. 'వాళ్ళకేమి? ఒక బిడ్డా, ఒక బీరకాయా! పిలకాయల్లేని ఆలీ మొగుడికి ఆ(హో)యైన బతుకు గదా! తెల్లవారినిద్దర లేచీ లేవంగానే నా యిద్దురు బిడ్డలూ పండ్లుతోముకుని- అమ్మా, చద్ది కూడు - అంటా నా కాళ్ళకాడ చేరతారే! ఈ జంజికాటం ఆ సరోజకు లేదు గదా!' - నీల తిన్నె మీద నుంచి కిందికి దిగింది. 'కోళ్ళు గూడాకూయలేదే! యాళ ఎంతయిందో ఏమో!' నని ఆమె పైకి ఎగ జూసింది. చుక్కలను జూసి యాళ కనుక్కోవడం ఆమెకు చేతనైంది గాదు.

'ఇంక ఒక్క నిమిసం కూడా యిక్కడ తాంచారం చెయ్యగూడదు. ఈ లోపలనే సరోజగాని నిద్దర లేచిందో, ఇందాకా తోలిన గాలి అంతా ఏట్లో పోసినట్టే. చింత చెట్టు కాడికి తొందరగా పోవాల.' అనుకొని ముందుకు అడుగేసింది నీల. గొడ్ల కొట్టంలో అత్త సుందరమ్మ - నీల యిద్దరు బిడ్డల్ని చేరొక పక్క వేసుకొని గురక పెడతా వుండాది. కొట్టం దాటుకుని తిరిగీ మళ్ళీ చూడకుండా నడక సాగించింది.

ఎండాకాలం గావడం వల్ల ఉక్కకు బయపడి వూళ్ళో జనమంతా వీదుల్లోనే నిద్దర పోతావుండారు. సూడబోతే అందురూ మొద్దు మొకాలుగానే వుండారు. ఒక్కరన్నా మేలుకోని వుండుంటే, 'నీలా, యాడికి, యింత రాత్తిరి పూట?' అని అడిగి వుండరా?

ఊరి బైటకు వచ్చిన నీలకు - ముందర కాళ్ళకు బంధాలు వుండిన - ఒక గాడిద చీకి కంప చెట్ల కింద చేరి, ఎగురుకుంటూ కాయల్ని ఏరుకొని పరపరమని తింటూ కనిపించింది. 'దీనికి బలే ఆ(తంగా వుండాది. ముందర కాళ్ళకు బందాలు వుండినా ఎగురుకుంటూ వచ్చింది. నా బోటిదే!' అనుకొని పొడుగ్గా గాలి వొదిలింది. బాటకీపక్కా, ఆ పక్కా వొట్టి చీకి చెట్లే. గాలికి చెట్లలోనుంచి ఎండుకంపలు రాలి బాట నిండా వుండాయి. వాటిని తొక్కకుండా నడవడం నీలకు కస్టంగా వుండాది. మబ్బు మబ్బు (చీకటి) గా వుండడం వల్ల కంటికి కంప పుల్లలు రీతిగా కనిపించి చావడం లేదు. 'ఏ నిమిసంలో ముండ్లకంప మీద అడుగేసేస్తానో' అని బయం పడతా వుండంగానే నీల ముల్లు తొక్కేసింది. గుదికాల్లో లోతుగా దిగిబడిపోయింది ముల్లు. 'అమ్మా' అని ముల్లు గుచ్చుకున్న కాలును చివక్కన పైకిలేపేసరికి అరికాలు పి(రను గుద్దుకొనింది. దీంతో అంతకు ముందెప్పుడో వేసుకొన్నజుట్టుముడి కూడావిడిపోయింది.

నీల ముల్లును బలంగా పెరికేసింది. నెత్తురు కూడా కారింది. చేతికి మందంగా తడి తగిలింది. జుట్టు ముడేసుకుంటూ మళ్ళీ నడక సాగించింది. 'లోభికి నాలుగందాలా నస్టమే - అంటే యిదే గదా! ఈ ముల్లు నెప్పి నాలుగు దినాలు నన్ను వదులునా ఏమి ?' అనుకొనింది.

మళ్ళ పది బారలు నడిచేసరికి చింతచెట్టువచ్చేసింది.

"సంపంగి తోట" శీర్షికన వర్ధమాన రచయిత(త్రు)ల నవలికలు, పెద్ద కథలు (ప్రచురిస్తాము.

—ఎడిటర్

చెట్టుకు ఎడం పక్క-ఇందాకా నీల నడిచివచ్చిన బాటే. కుడి పక్కన రెండు పేడ దిబ్బలు. ఒకటి నీలది. ఇంగొకటి తోడికోడలు సరోజది.

నీల చెట్టు కిందికి రాంగానే అరికాళ్ళ కింద పడి చింతకాయల బొప్పెలు చిట్లిపోయి పళ పళమని శబద్దం జేసినాయి. ఆమెకు చెట్టుకింద బాటలో గాలికి రాలి పోయిన చింతకాయలు కంటికైతే కనిపించలేదు. వొంగి చేతుల్తో తడిమితే కాయలు తగలడం మొదలుబెట్టినాయి.

నీల తొలుత చెట్టుకింది బాట అంతా ఒకటికి రెండుసార్లు వొంగొని కాయలు ఏరుకొని ఒళ్ళో వేసు కొనింది. మళ్ళ ఆమె దిబ్బల మీదికి చేరింది. దిబ్బల నిండా పేడ, చెత్త, కసువు వుండడంతో - వీటి మధ్య బిత్తెదేసి చింతకాయల జాడ తెలిసి రావడం లేదు. దిబ్బల మీదికి ఎక్కిన నీల అరికాళ్ళకు మెత్తంగా పేడ తగులుతూ వుండాదేగాని ఆ చెత్తనడుమ పడి చింతకాయల నలిగిన శబద్దం కూడా వినిపించడం లేదు.

దిబ్బల మీద లాభం కనిపించక పోవడంతో - దిబ్బకూ దిబ్బకూ నడుమ వుండిన బారడు ఖాళీ జాగాలోకి దిగి నీల కాయల్ని ఏరుకొనింది. నీల ఒడి బరువెక్కింది. మూడు చాటల చింతకాయలైనా వుంటాయి. మళ్ళీ నీల



కాలి బాట చేరింది. బాటలో తిరిగే కొద్దీ ఒకటీ ఆరా కాయలు కాళ్ళకు తగులుతూనే వుండాయి. నీలకు చింతచెట్టును వీడి పోవాలంటే మనసుకు నెప్పె తగిలింది. 'ఆశకు పోతే గోచి అడ్డం వస్తింది. ఆశకు మితం వుండాల గదా.' అనుకొనింది. 'ఒక వేళ సరోజ ఈ పాటికి. నిద్ర లేచి - తిన్నె మీద నేను లేనిది గమనించి వుండాల. ఓయమ్మో, శిగ(వ)మెత్తిన ఆడదాని మాదిరి మొగుడ్ని కూడా తోడుకొని చింతచెట్టు కాడికి పరిగెత్తతా రాదా? తీరా అది వొచ్చి నా ఒడి జూస్తే - మళ్ళేమైనా వుండాదా? కలిగ్గం మునిగిపోదా!' - అనిపించగానే నీలకు ఒళ్ళంతా బరువై బయం వేసింది. 'సరోజ నిద్దర లేవక ముందరే మనం తిన్నె మీద వుండాల.' - నీల వూరివైపు బరువైన ఒడితో నడిచింది.

'మనం ఎరగనోచ్ అన్నట్టుగా యింటికి పోయి సీమ సిటుక్కుమనకుండా తలుపు తీసి యింట్లో చింత కాయల్ని కుమ్మరించేసి మూడో కంటికి తెలవకుండా తిన్నె మీద చేరి దుప్పటి కప్పుకోవాల. అది - సరోజ - నిద్దర లేచి చింత చెట్టు కాడికి ఎలబారేది జూసి మనమూ లేచి దాంతో పాటుగా (యదాప్రకారం రోజూ మాదిర) చింత చెట్టు కాడికి రావాల. బాటలో ఒకటికి పన్నెండుసార్లు తిరిగినా పిడికిడు కాయలు దొరికిచావవు. మనమే పొద్దుగ్గా గాలి వొదిలి - (చింత చెట్టుకు దగ్గర్లో వుండే) మాదిగి పల్లె నా సవుతులు ఒక్క కాయ లేకుండా ఏరుకునేసినారు,' ఏ రాత్తిరి పూటో వొచ్చి! వాళ్ళ నోళ్ళల్లో గందుమల్లి' వుందు పుట్టదా - అని తిట్టాల. లేకుంటే దానికి (సరోజకు) దవుటు రాదా ఏమి? అంత గాలికి యిన్ని కాయలేవా? - అవి!' - లోపల్లోపల అనుకుంటూ నడుస్తుండగానే చీకి కాయలు తింటూ వుండిన గాడిద దగ్గరికి వచ్చేసింది నీల. ఇల్లు దగ్గర పడే కొద్దీ ఆమె గుండెలు వొడికన్నా ఎక్కువగా బరువైనాయి.

మంచం మీద మొగుడి పక్కలో పడుకొని వుండ వలసిన సరోజ - వీధి వార ఒంటేలు పోసుకుంటూ కనిపించడంతో నీలకు గభీమనిపించింది. 'యిప్పుడేం జెయ్యను బగమంతుడా!' - నీల గుండెల్లో జెరం గాసింది. 'అది పరుల చెట్టు కాదు గదా. నా మొగుడు సంపాదించిన చెట్టే గదా!' అనే ధైర్నంతో నీల ముందుకు అడుగు వేసి తలుపు తీసింది.

ఎక్కడో తట్ట కింద కోడి రెక్కలు కొట్టుకొని కూస్తుండగా, "సిగ్గూ సింగారం లేని మనిసి ఏం మనిసి? థూ థూ" అంటూ - సరోజ గొంతులో ఎక్కడ వుండిందో ఏమో కణికెడు ఎంగిలి కేకరించివూ చింది. సరోజ కేకరింపు కోడి కూతకన్నా ఎక్కువ శబ్దం జేసింది.

ఒడిలోని చింతకాయల్ని వెదురు దబ్బలతో అల్లిన తట్టలో కుమ్మరిస్తా వుండిన నీలకు తోడికోడలు మాటలు సూదిపోట్లయినాయి. సరోజ కేకరించి రెండు నిమసాలైంది. ఏమీ అనకుండా తప్పు చేసిన దాని మాదిరి తలొంచి అణిగి వుండడం - నీలకు అగు(వ)మానంగా తోచింది. 'నాకు తెలిసినంత సిగ్గూ ఎగ్గూ ఈ సిత్తూరు జిల్లాలో ఏ ఆడదానికి తెలుసు?' అనిపించి నీల మనసుకు కష్టంగా తోచింది.

"నోటికి తగిన కవళం ఎత్తుకో. నోరు పారేస్కో వద్దు. నేను సంసారి ఆడదాన్నే. నన్ను నా మొగుడు విడిచి పెట్టేలేదు." అంటూ వచ్చి నీల బండమీద కూర్చోలేక పడుకొనింది.

కోపంతోనో, అక్కుసుతోనో మంచం మీద కూర్చుని వున్న సరోజ వొదులుతున్న వూపిరి శబ్దం నీలకు వినిపిస్తూ వుండాది.

"ఆ చింతచెట్టు నీ మొగుడే దొబ్బి సంపాదించలా. నా మొగుడుగూడా నీ మొగుడి నాయినకు పుట్టినోడే గాని గంగిరెడ్డిపల్లె మాలోడికి పుట్టలా. ఆ చింతచెట్టు మీద నీ మొగుడికి ఎంత అక్కు వుండాదో నా మొగుడికీ అంతే అ (హ)క్కు వుండాది. అటుమంటి భాగాల చెట్టు కాడికి తెల్లారినాకనో తెల్లారకముందో యిద్దరం ఒకటిగా పోయి కాయలేరుకొని, చేరి సగంపంచుకోవాల. అదీ పద్ధతి, మామూలు. అంతేగాని, ఇట్టా దొంగ పనులు సమసారం జేసే ఆడోళ్లు చెయ్యగూడదు." - సరోజ కోపాన్ని అణుసర చేసుకోలేక పుల్ల విరిచి నేల వేసినట్టుగా మాట్లాడింది. పెళ్ళాం మాటలకు కేశవులు నాయుడు మేలుకున్నాడు. "సరగదుపున్నే ఇదేం రచ్చ?" అని ఆయన కసురుకొన్నాడు. "చింతచెట్టును నువ్వు సంపాదించ లేదంట. నీల మొగుడే మెద్రాసులో విత్తు తెచ్చి, డిల్లీలోనుంచి బండ్లతో నీళ్ళ తోలుకొచ్చి గొర్రెకూ మేకకూ అందకుండా' నీళ్ల కవతళ యింగలాందు వుండాది జూడు - ఆడ నుంచి కంప తెచ్చి చెట్టుసుట్టూరా నాటి కాపాడినాడంట. అందుకూ ఈ రచ్చ!" - ఎక్కడలేని కోపం తెచ్చుకున్న సరోజ, మొగుడు తో జోరుగా అనింది.

నీలకు వొళ్లంతా తేలికై కండ్లల్లో నీళ్ల గమ్మినాయి. 'దానికీ దాని మొగుడికీ సమ్మచ్చరమంతా మహా అవితే నాలుగీశల చింతపండు! నేను బిడ్డల తల్లిని గదా! అదీగాక ముసిల్ది గూడా నా పంచన్నే పడి వుండాది గదా. చారు నెప్పా, కూర కర్చా నాకెంత! దానికెంత? ఏదో బుద్దుండో బుద్ది లేకనో - ఈ పని చేసినావే అనుకో. ఇంత రగడ జెయ్యాలా! 'దరిద్రప నా సవితి. ఏదో చేసింది. చూసీ చూడనట్టు పోదాం. లేదా ఒక మాట అని గమ్మున వుందాం.' అని అనుకొనిందా? ఈ ఆడోళ్ల తగాదాను మొగోళ్ల దాకా తీసక పోతా వుంది గదా!'


సరోజ నోరు పడే తీరును విని నీలకు రేగిపోయింది. అప్పుడామెకు మంచీ చెడ్డా తెలవకుండా పోయింది. "ఈ రోజు చేసింది నేను దొంగతనమే కాదన్ను. మొన్నో మొన్నా నువ్వు నడిజామున్నే లేచిపోయి ఏరుకొచ్చినావు గదా! అప్పుడు నేను చూడలేదనా? మానస్తురాల్ని

## ఆస్థాన శ్రోత

భువనవిజయమ్మున బూతు పద్యాలకు
వెవులివ్వగిందుట చేతనగును!
అవధానమను పేర కవితాలతాంగిని
క్షోభ పెట్టినగాని చూడగలను!
నృత్యమనెడి పేర మృత్యు ముఖమ్ములో
గంటల తరబడి గడపగలను!
గానమ్ము పేరిట ప్రాణమ్ము తీసినన్
ముక్తి కలిగినదంచు మురియగలను!

కవులు, నర్తకీ నర్తక గాయకులును
నటులు, ఘన పండితులు నుపన్యాసకులును
కనుక వేగమ్మె పరువెత్తి కదలిరండు!
విజయవాటే రసజ్ఞుడన్ వినుగువడను!

— జొన్నవిత్తుల రామలింగేశ్వరావు



## కాలమ్ దాటని కథ

ఒక చాదస్తపు లెక్కల ప్రొఫెసర్ తన కారును మరో కారు ఢీ కొన్నదంటూ కోర్టులో కేసు వేశాడు. మేజిస్ట్రేటు ముందు కేసు విచారణ ప్రారంభమైంది! నష్టపరిహారం ఎంతివ్వాలన్నది తేలలేదు! ప్రొఫెసర్ బోనులోకి రాగానే, పబ్లిక్ ప్రాసిక్యూటర్ "మీ కారును గుద్దిన కారు నెంబరు ఎలా గుర్తుపెట్టుకోగలిగారు?" అన్నాడు.

మామూలుగా అయితే గుర్తుపెట్టుకోవడం కష్టమే! కాని... ఆ రోజు... నా కారును ఢీకొన్న కారు... నెంబరులోని మొదటి రెండంకెలు మా ఆవిడ వయస్సు, తరువాతి రెండంకెలు నా వయస్సు! అందుకే గుర్తుంది!" అన్నాడు లెక్కల ప్రొఫెసర్.

"మీ వయసెంత?" అడిగాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

### పజిల్ - పజిల్



"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం చివరి రెండంకెలకు మూడు కలపండి అన్నాడు ప్రొఫెసర్.

"మరి మీ ఆవిడ వయసు?" అడిగాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మళ్ళీ.

"భారత దేశ స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరంలో మొదటి రెండంకెలను రెట్టింపు చేయండి!" చెప్పాడు ప్రొఫెసర్.

"అబ్బబ్బ... ఆ పజ్లింగ్ సమాధానాలెందుకు... ఆ అంకెలేవో సరిగా చెప్పొచ్చుగా?" అన్నాడు మేజిస్ట్రేట్ అర్థంకాక.

"మై లార్డ్! ఇది ప్రొఫెసర్ తప్పు కాదు! వీరీ మధ్య తెలుగు నవలలు సీరియల్స్ పత్రికలలో చదువుతూ వుండి వుంటారు!" అన్నాడు ప్రొఫెసర్‌ని సమర్థిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్.

— ఎం.డి. సౌజన్య

గనుక్క, మనలో మనకెందుకు జగడాలు, చుట్టూ పక్కా ఎంటే నవ్వులాడుకుంటారని గమ్మున్నే వుండినా." అనింది నీల. ఈ మాట అనడానికి నీలకే మనసొప్పింది గాదు. కానీ సరోజ నోరణచడానికి ఈ మాత్రం మాట అనినా తప్పు లేదనిపించింది.

ఈ మాట నీల నోటి నుంచి వినిన సరోజ గొర్రెను కొరకబోతున్న గొల్లవాని వలె - ఉగ్రం వచ్చింది. ఆమె కోపంతో గసపోసుకుంటూ, "పాపంపుణ్యంతెలవకుండా మాట్లాడొద్దు. పరగడుపున్నే బొంకొద్దు. నేనంటే గొడ్డు ముండను. నువ్వు నా మాదిరి పుత్ర మనిషివి గాదు. నోటికి తలుపూ, దాలముందరమూ (ద్వారబంధం) లేవు గదాని నోరును యిష్టం వచ్చినట్టు ఏపిచెయ్యొద్దు. ఇట్టా కానీ గానీ మాటలు మాట్లాడినావంటే నీ ఇద్దరు బిడ్డలు నీ మొకాన వుండరు!" - శాపం పెట్టింది.

సరోజ - బిడ్డల ప్రస్తావన ఎత్తి శాపం పెట్టడంతో నీల మనిషి గాకుండా పోయింది. ఆమె వొళ్లంతా కోపంతో వొణికింది.

"యెంటికతో సమానమైన చింతకాయలకు - నా బిడ్డలు నా మొకాన వుండరా! ఎంత మాట అన్నావే కర్మురాలా! నన్ను అక్క అను. వినుకుంటా. నా బిడ్డల మాట ఎత్తితే వూరుకోనే గొడ్డు నా సవితీ! నేనిప్పుడు ఏరుకొచ్చిన చింతకాయల్లో సగం తీస్కో. అంతేగాని నా బిడ్డల ప్రస్తావన నీకేలనే ఈ (పా)పపు ముండా! నా బిడ్డకూ నీకూ ఏమి సమందం వుండాదే? ఏ దినమన్నా నా బిడ్డను పిలిచి నీ చేత్తో అంత తుంచి పెట్టినావా? నా బిడ్డల్ని ఎందుకొక మాట అంటావే పటంగి (వేశ్య) దానా?" - నీల మొగుడు సిద్దమనాయుడు ఉలిక్కిపడి లేచినాడు. "మన బిడ్డలు మన మొకాన వుండరంట. నీ వొదిన - ఆ పతివ్రత శిరోమని - శాపిని బెట్టింది." అని చెప్పింది నీల గసపోసుకుంటూ. సిద్దమనాయుడు ఈ తగరాదు ఎందుకు వచ్చిందో కొంచేపట్లోనే అర్థం చేసుకోగలిగినాడు. విరుడు చింతకాయలకాలంలో కూడా ఈ మాదిరి జగడమే జరిగింది.

అనరాని మాట అనినందుకు గాను సరోజ పిల్లి మాదిరి అయిపోయింది. 'గొడ్రాలు ముండను. బిడ్డల్ని అనవసరంగా అంటినే!' అనుకొని ఆమె మధనపడింది. 'నేను మాత్రం అనాలని అంటినా! అది నన్నే దొంగను జేసేసరికి కోపంలో నోరు జారితిని బిడ్డలు ఎవురికైనా ఒకటే గదా! రేపు నేను చచ్చినా, నా మొగుడు చచ్చినా ఆ బిడ్డలే గదా తలగొరివి పెట్టాల.' - సరోజకు కోపం పోయి, చింతకాయల సంగతే మరిచిపోయింది.

ఈ లోగా సిద్దమనాయుడు పెండ్లాంతో అన్నాడు: "ఆమె అన్నంత మాత్తరాన్నే మన బిడ్డలు మన మొకాన వుండకుండా చచ్చిపోరులే. ఆమె ఎన్నయినా అంటాది. ఆమెకు నోటి మీద జానదెత్తు'కొవ్వు' బట్టింది -". నిద్దర లేచీ లేవగానే ఈ రగడ వివడంతో ఆయన వొళ్ళును సోధీనంలో పెట్టుకోలేకపోయినాడు. అంతమాట అనిన మొగుడ్ని నీల గొణిగి, 'బాగనే మాట్లాడతా వుండావులే. గమ్మనుండు." అని కోపంగా మోచేత్తో పొత్తికడుపున కుమ్మింది. "వొదిన తల్లితో సమానం గదా. ఈ రోజుతో కాదనుకునేస్తామా! అంతమాట అనొచ్చా! నీ నోట్లో పుండు పుట్ట." అని ఇంకా మెల్లంగా గొణిగి నీల సిద్దమనాయుడ్ని ఇష్టం వచ్చినట్టు గిల్లి పెట్టేసింది. అప్పటిగ్గానీసిద్దమనాయుడికి తప్పు తెలిసి రాలేదు.

"ఒరే, సిద్దా తెల్లారి లేచి ఒకరి మొకాలు ఒకరు చూసుకోవద్దా ! మాటలు కొంచెం చిన్నంగా రానీరా నాయనా!" అని కేశవులునాయుడు అంటూ వుంటే సిద్దమనాయుడు అక్కడే వుండడానికి మొకం లేక మంచం దిగి వీది గుండా నడుచుకుంటూ పోయినాడు.

మరిది అన్న మాటకు సరోజకు కోపం రాలేదు. 'బిడ్డల మీద నేను నోరు జారినట్టే ఆ అబ్బ వొదిన మీద నోరు జారినాడు." అనుకొనింది.

- ఇదంతా వింటూనే వుండిన సుందరమ్మ పెద్ద కొడుకు కేశవులునాయుడితో, "ఒరేయ్, పెదబ్బా ఆ చింత కాయలు మనసల మానాలు తీసేటట్టుండాయి. తెల్లారంగానే ఆ మాకెక్కి కొమ్మల్ని వూగించెయ్యండి. కాయల్ని చెరిసగం పంచుకోనీయండి. ఎందుకు రానీ పోనీ తగరార్లు, వూళ్ళో బైసాట్లు (అవమానం)" కడమాటగా చెప్పింది.

## 2

నీల ఇంట్లో పాచి పనంతా చేసేసింది. గొడ్ల కొట్టంలోని పేడా చెత్తా తోసి చింతచెట్టుకాడ దిబ్బలో వేసేసి వచ్చింది. అంత ముగ్గు పిండిని నోట్లో వేసుకొని పండ్లు తోముకొనింది. పెళ్ళో మొకం కడుక్కొని, దీ(పం)గూడు లో వున్న అరిచేతెడు అద్దాన్ని తీసుకొనింది. అద్దంలో మొకం చూసుకుంటే నీలకుముక్కు కనబడింది గాదు. 'కడుపు మంట పోయి నవ్వు వస్తుంది, ఈ అద్దాన్ని జూస్తే' - అనుకొని పైట కొంగుతో అద్దం తుడిచింది. ఆ అద్దానికి వెనక వైపున వుండే ఎర్రటి అద్దకం అక్కడక్కడా పోయింది. అది పేరుకు అద్దంగా యింట్లో వుండాదే గాని సరిగ్గా మొకం అగుపడే చావదు. నీల గుండ్రటూటంగా పెద్ద బొట్టు పెట్టుకొనింది.

నీలకు ఎంత లేదన్నా ముప్పై సమ్మచ్చరాలుంటాయి. మనిషి బలే నలుపు. ఎత్తు మితంగా వుంటే నీల నాజూగ్గా వుండును. ఇంకొంచెం లావెక్కిందంటేమనిషి వికారంగా కనిపించును. మనిషికి తగినట్టుగానే వెంట్రుకలు కూడా వుండాయి. అయిదారేండ్లకు ముందర ఆమె తమ్ముడి పెండ్లయినప్పుడు వేసుకొనింది జడ. పాదు గును జూసి పెండ్లికి వొచ్చిన ఆడోళ్లందురూ-'అది సవరమా ఏమి? ఎంత? యాడ కొంటివి?' అని కూడా అడిగినారు. అంతే. ఆరోజు వేసుకున్న జడే. మళ్లీ ఈనాటికీ వేసుకోదు.సదా కొప్పుముడే. ఇద్దరు బిడ్డల తల్లయిపోయి నాక యింకెందుకు జడ? ఆ బిడ్డలు తలల్లోకి చమురు లేక బి(ఈ)రుసోమంటా వుంటే మనం వేసుకొన్న జడ ఎవురు జూసేదానికి? - అనుకొని ఆమె జడ వేసుకోవడం మానేసింది.

మొకం కడుక్కొని తడితడిగా వచ్చిన కొడుక్కి పైటకొంగుతో మొకం తుడిచింది. వాడి పేరు ఆర్ముగం నాయుడు. మూడు మైళ్ల దూరాన వుండే ఆ యిస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుకుంటా

వుండాడు. ఏడో తరగతిలో కూడా వాడికి మంచి మార్కులే వచ్చి ఫస్టులో పాసయినాడంట.

నీల చద్ది చట్టిలో చేయి పెట్టింది. చేతికి [illegible] మెతుకులు తగిలినాయి. ఆ చట్టిలోని [illegible] దోసెడు తీసి, పెరుగు కలిపి ఆర్ముగం సత్తుకేరేజును నింపింది. నంజుకొనేటందుకు ఒక ఎరగడ్డ (వుల్లిపాయ) కూడా వేసింది.

గిన్నెలో పిడికెడు మెతుకులు వేసి మరిన్ని నీళ్లు పోసి పరిపడా వుప్పేసింది. ఆర్ముగం గిన్నె ముందర కూర్చు న్నాడు. [illegible] పుస్తకాలు కేరేజు పట్టుకొని పోయినాడు. వాడు బలే మానస్తుడు. ఒక మాటను ఒకసారే అంటాడు గాని యింకొకసారి అనడు. ఏడో తరగతి పాసవ్వగానే 'అమ్మా! [illegible], చెప్పులు తీసియ్యి. ఈ సత్తుకేరీరు మార్చి [illegible] తీసియ్యి.' అనడిగినాడు. అప్పుడు నీల, "[illegible] (గేదె)ను ఈననియ్యి. తీసిస్తా." అనింది. ఎనుము [illegible] ఈరోజుకు రెండునెలలు కావస్తావుండాది. సత్తుకేరేజు మాట, చెప్పులమాటా ఎత్తిన పాపాన పోలేదు. [illegible] మంటి మానస్తుడు వాడు. వీధిన బడి అయిపోయి [illegible] పోతుండిన ఆర్ముగాన్ని పోయినంత దూరమూ మాసు కొని యింట్లోకి వచ్చింది నీల. ఆమె మళ్ళీ చద్ది చట్టి దగ్గిరికి పోయి ఒక తెల్లటి గుండు చెంబులో కూట్నీళ్ళ (గంజి)ను వొంచుకొని వుప్పేసుకుని గుటగుటా తాగింది. ఆమె కదుపు నీళ్లతో నిండిపోయింది. అదే గుండు చెంబులో పగానికి కూట్నీళ్ళ నింపుకొని, అంత వుప్పేసుకుని కొట్టంలో మంచం మీదున్న అత్త దగ్గిరకి పోయింది.

కోడలు చేతినుంచి చెంబును తీసీ తీసుకోగానే ఏదో రహస్యం మాడబోతున్న దాని మాదిరిగా సుందరమ్మ చెంబులో నరాలు కనిపించే చేత్తో తడిమింది. ఒక్క మెతుకైనా చేతికి తగలకపోవడంతో ఆమె నిష్టూరంగా పొడుగ్గా గాలి వొదిలింది. 'పదేండ్ల మంచి దీని చేతి కూడు తింటా వుండాను. దినదినానికి దిగకరిగి పోతా వుండాను. పందేనికైనా చూస్తా వుండాను, ఛ - ఒక్క పొద్దున పూటైనా చేరడు మెతుకులు వేసి కూట్నీళ్ళ పోసిందా? దీని కదుపు కాలిపోనానీ-.' ఇంట్లోకి పోయిన చిన్నకోడలికి వినిపించకుండా గొణుక్కొనింది.

సుందరమ్మకు అరవైయ్యేండ్ల పైన్నే వుంటాయి.

## ప్లేటు భోజనం

సమీక్షితం కాని సంపద
ఆహార విహార నియమాల్లోని
అసంగత అస్పృశ్యత
దిష్టి తీసి పెడ్తారు అన్నగారు
పచ్చ గరిటెలో అపరిపక్వ ఆహారం

రాత్రంతా మేల్కొనే పంచతార నిశిలో
హారతులిస్తారు దొంగ వాల్లతో
కాఫీ బార్లల్లోకి కాపీల సంరక్షనార్థం
అన్య కాంతల్నేసుకొస్తాడు రాజీవుడు
అక్కర్లేని అన్నాన్ని ఇద్దరూ పెడ్తారు

అన్నం కలలో కనే కంచపువ్వు
ఆదరం ఆకలి తెలిసిన హస్తం

'మో'

కొడుకులిద్దరూ [illegible] వచ్చే వాయిసులోనే ఆమె మొగుడు [illegible]

'నా సవితి. నువ్వు రాత్రిపూటే మొగుడ్ని మెచ్చంగా పక్కలో వేసుకుని పడుకుంటావు చూడు - వాడ్ని సాకడానికి నేను ఎన్నిఅగచాట్లు పడినానో నాకు తెలుసు, పైన దగద్దమానంగా మండేవోడికి (సూర్యుడు) తెలుసు. నీకు తెలుసంటనే బోగం దానా! ఈ ఆయకట్టు లోనా చెమటకారని కయ్యాకాలవ ఏదో చూపించే విడిచి పెట్టిన ముండా! కడంత కాలంలో తే ముసిల్దానికి కదుపు నిండికీ పెడదామని - నీకు ఒకప్పుడు గాకున్నా యింగొ కప్పుడు అనిపించదా ఈ (పా)నవు ముండా!' అని గొణుగుతూ ఆమె కండ్ల నిండికీ నీళ్ళ పెట్టుకొనింది.

కొడుకులకు పెండ్లయినాక మూడేండ్ల తరవాత పొసక్క వేరుపడినారు. చిన్న కొడుక్కి బిడ్డలు వుండడం వల్ల వాళ్లను ఎత్తుకుంటూ ఇక్కడ్నే వుండి పోయింది.

సుందరమ్మ వెవుల్నీ తడుముకొని, 'ఈ కమ్మలు వుండబట్టే గదా - ఈపాటి కూట్నీళ్ళైనా! లేకుంటే నన్ను యావా గతిలేక ఈ కుక్కొడు వూపిర్ని పోగొట్టు కోవాల్సిందే గదా!' అని కొంచెం గట్టిగా అనింది. తెల్లరాళ్లతో పొదిగి వుండిన ఆసవరం కమ్మలు ఆమె మొగుడు వుండంగా ఒద్దికగా కాపరం చేసుకొని సంపా దించి పెట్టుకొన్నవి. కొడుకులకిద్దరికీ ఎన్ని అక్కరలు వచ్చినా - కుదువ పెట్టుకోవడానికి కమ్మల్ని ఇచ్చింది గాదు.

సిద్దమ వీధిలో నుంచి యింట్లోకి పోతుండడం చూసి చెంబును నోటి దగ్గిర పెట్టుకొని నిమిసంలో నీళ్ళన్ని గుటగుటా తాగేసి, "సిద్దారేయ్. ఇంద, కూట్నీళ్ల చెంబు." అని పిలిచి యిచ్చేసింది.

సిద్దమనాయుడు చెంబు తీసుకుని యింట్లోకి వచ్చి నాడు. [illegible] అంతట ఆయనే చద్ది చట్టిలో నుంచి [illegible] మాటేనీళ్ల తాగి, "ఈరోజు చింతకాయలు రాల్చేస్తాం. ఎందుకు మనలో మనకు గుద్దులాటలు? మీరు తట్టలెత్తుకొని రండి. నేను మాకెక్కి రాలస్తా వుంటాను." అనేసి చింతమాకు కాడికి [illegible]నాడు.

సిద్దమ నాయుడు అనిన మాటలు పక్కింట్లో వుండిన సరోజకు వినిపించే వుంటాయి. ఆ ఇంట్లో రెండు పొయ్యిలైతే వుండాయి గాని ఇల్లంతా ఒగటే మాట. ఈ ఇంట్లో పొగ ఆయింట్లోకే. ఆ ఇంట్లో పొగ ఈ యింట్లోకి వస్తా పోతా వుంటేంది.

మెతుకుల్లేని ఒట్టి కూట్నీళ్ల తాగి కష్టం చెయ్యడా నికి ఎలబారిన మెగుడ్ని చూస్తా వుంటే నీలకు కదుపులో! ఏ(డ)పించింది.

తట్టల్లో చిన్న చిన్న బుట్టలు వేసుకొని నీల, సరోజలు ముందూ వెనకగా చింత చెట్టు కాడికకి ఎలబారినారు.

సిద్దమనాయుడు కొన కొమ్మల్లో వుండి వూగిస్తు న్నాడు. చింతకాయలు బాటమీద పడిన శబద్దం చేస్తా వుండాయి. బాట మీద గొడ్డూ గోదా తిరగతా వుంటాయి గదా. చింతకాయలు బాటలో వుంటే గొడ్డూ గోదకింద పడి నలిగిపోతాయని - నీలా సరోజలు

ఇంటర్ విద్యార్థులారా!
1957 లో స్థాపించిన
రవి కళాశాల
బ్రాడీపేట, గుంటూరు
ఎన్నో వేలమంది
ఇంజనీర్లను, డాక్టర్లను
తయారుచేసి
ఆంధ్రుల అభిమానం
చూరగొన్న సంస్థ

ఇపుడు ఇంటర్ M.P, Bi.P,
గ్రూపులతో చదివేవారి కోసం
రవి
పోస్టల్ ట్యూషన్
ఆగస్టు నుంచి
ప్రారంభిస్తోంది

ట్యూషన్స్, గైడ్సు
అవసరం లేకుండా
ఇంటర్ పరీక్షలలోనే గాక
ఎంట్రన్సు పరీక్షలలో కూడా
నెగ్గటానికి ఎంతో
ఉపయోగపడుతుంది.
వివరాలకు రు. 5/-లు
పంపండి.
డైరక్టర్.
సి. వి. ఎస్. ధన్, M.A.

VISIONS-RC-86

## కాలమే దాటని కథ

విభ విద్యాసాగర్ పెళ్ళి,పెళ్ళి తంతు అంతా పూర్తి అయ్యింది.

మూడురోజుల అనంతరం పెళ్ళి కూతురి ఇంటికి వచ్చారు. ఆ రోజే శోభనం.

పాలగ్లాసితో గదిలోకి అడుగు పెట్టింది విభ ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు. ఎంతసేపు నిలుచుని ఉందో భుజంపై మెత్తని స్పర్శకు తలపైకెత్తి చూసింది. ఎదురుగా విద్యాసాగర్. ఒక్కసారే భయం, ఆనందం, దడ, వణుకు అన్నీ పుట్టుకొచ్చాయి. ఇక చెప్పేయాలి అనుకుంది మనసులో వందో సారి. మెల్లగా గ్లాసు ప్రక్కన పెట్టి 'మీతో




కొంచెం మాట్లాడాలి' అంది. 'ఓ ష్యూర్' అన్నాడు నవ్వుతూ

'మన పెళ్ళికి ముందు మీరు నాకు తెలియదు. నేను కూడా మీకు తెలియదు. పెళ్ళి చూపుల పేరుతో కొద్ది నిమిషాలు చూసినంత మాత్రాన సరిపోదు. మిమ్మల్ని నేను, మీరు నన్ను అర్థం చేసుకోవాలి.

అందుకే ఇవుడు బెరుకుగా ఈ కార్యక్రమం జరగడం నాకు ఇష్టంలేదు. కొంత కాలం స్నేహితులుగా ఉండి అర్థం చేసుకొన్న తరువాత బాగుంటుంది కదా' అంది

'నేను కూడా సరిగా ఈ విషయాలే చెప్పాలి అనుకొన్నాను నా భావాలు గ్రహించే నట్లు చెవుతున్న నీవు నా భార్య కావడం నా అదృష్టం' అంటూ ఆనందంతో కౌగిలించుకున్నాడు సాగర్.

కౌగిలిలో ఎన్నో భాష్యాలు చవి చూసిన ఆ జంట మంచంపై ఒరిగిపోయారు. ఏ కార్యక్రమం అయితే వాయిదా వేయాలని అనుకున్నారో అది దిగ్విజయంగా ముగిసింది. ఫస్ట్‌నైట్ తెల్లబోయింది.

— విజయలక్ష్మి

ముందుగా బాటలో వొంగి ఏరడం మొదలు పెట్టినారు. వారి చేతుల్లో వుండిన బుట్టలు నిండగానే దిబ్బల నడుమ వున్న సందులో కుప్పగా పోసినారు. రాలుతున్న కాయల్లో అక్కడక్కడా పచ్చివి కూడా వుండాయి.

-కేశవులు నాయుడు చింతచెట్టు దగ్గిరికే రాలేదు. ఆయనకు మాకులెక్కను చేతగాదు. ఒకదఫా మర్రి ఆకుల్ని కోసుకొద్దాం పద, విస్తరాకులైనా కుట్టుకోవచ్చని - సరోజ కేశవులు నాయుడ్ని ఉపద్ర(వం) పెట్టింది. ఆ నస పడలేక కేశవులు నాయుడు మర్రి చెట్టు చేరినాడు. దండం పెట్టి ఎక్కినాడు. కొమ్మల్లోకి పోయి కిందికి చూస్తే - ఆయనకు వణుకు పుట్టింది. ఇందునా ఆయన కాళ్ళు మంచివి గావు. అరికాళ్ళు నెర్రెలు చీలి వుంటాయి. అందులో గులకరాళ్ళు చేరి పోవడం వల్ల ఆయన సరిగా నడవ లేదు కూడా. ఎగరేసుకుంటూ నడుస్తాడు. ఆయనవి - అనుకాళ్ళు. మాకు కొమ్మల్లో చేరిన కేశవులు నాయుడి కండ్లు బూజులు కమ్మినాయి. ఎట్లనో మాకు దిగేసినాడు. ఆరోజునుంచి ఈరోజుటికి కూడా కేశవులు నాయుడు కానగమ్మాకు కూడా ఎక్కిన పాపాన పోలేదు. సరోజ కూడా బల(వ)ంతం చేసేది గాదు-

నీల, సరోజలు నడుములు వంచి గబగబా చింత కాయలు ఏరుకుంటూ వుండగా, అదే దోవన పోతుండిన ఒక ఏడేండ్ల పిలగాడు టకీమని వొంగి నాలుగు చింత కాయలు ఏరుకుని నిక్కర జేబీలో దూరువుకున్నాడు. ఇతి జూసిన నీల-నోటినుంచి కరుగ్గా మాటలు రానిచ్చింది: "ఒరేయ్, దొంగ మొకమోడా? ఆ చింతకాయల్ని అక్కడ వెయ్. ఏమినాయినా, ఏ వూరు మంది? వూరోళ్ల సొత్తును వుక్కళంగా (ఆశగా) ఎత్తకపోవా లంటావా, దొంగనాబట్టా!"

వెనకాన, వుత్తరం వైపునుంచి ఆ పిలగాడి అమ్మ లచ్చుములు నెత్తిం పచ్చి కసువు (గడ్డి) తట్ట పెట్టుకుని వస్తూ వుండడం నీల గమనించింది గాదు. నీల మాటలతో అగుమానం పడిన పిలగాడు జేబీలో చెయ్యిపెట్టి ఒక్కొక్క కాయే కింద వేసేసినాడు. 'పిలగాడు పిడికిడు చింతకాయలు ఏరుకుంటే లంజ ఎంత మాట అనిందో చూస్తివా?' అనుకుని లచ్చుములు మనసును కష్టం పెట్టుకొనింది.

"నోటికి అద్దంబద్దం (అర్థం పర్థం) వుండాలనే, నీలా. నా బిడ్డ దొంగతనం జేసినాడా ఏమి? మీ ముందర్నేపబ్బిలీగ్గానాలుగు చింతకాయలు ఏరుకున్నాడు. అంతలో మాత్రానికి కొడుకు వరసైన బిడ్డను పట్టుకోని 'దొంగ నాబట్టా' అని అంటావా?" - అంటూ లచ్చుములు బారెడు పొడుగు నిష్టూరం పోయింది. లచ్చుములు అంతటి బరువైన తట్టను పెట్టుకొని గూడా ప్రయత్నం మీద వొంగి కొడుకి జుట్టును చేతికి తీసుకుని, "నాబట్టా, దోవన పోయేటోడివి గమ్మన పోలేవా? ఎందుకని వొంగి ఆ నాలుగు కాయలు ఏరుకుంటివి! కానీగానీ ఆ నా సవితి నోట్లో ఎందుకు పడితివి? అది గొంతుకు ఆనేటట్టు సాదు (men-cess blood) పోస్తింది. ఊరగాయ నంజుకుని సగి(యి)ంచినట్టు తాగు నా కొడకా!" అంటూ కోప్పడి నాలుగు వాయించింది. నీల యిందుకు మారుగా నోరు తెరిచి ఏమీ మాటా న లేదు. లచ్చుములూ పిలగాడూ దూరమైపోయినారు. అందాకా ఈ జగడం వింటూనే గమ్మున వుండిన సరోజ, 'ఇది (నీల) బిడ్డల్ని కనినా గొడ్డు ముండే' అనుకొనింది.

నీలకు కూడా ఒక్క నిమిసం పాటు కలుక్కు మనింది. అయిదారోజుల ముందర జరిగిన ఒక సంగటం (న) గుర్తుకు రాంగానే నీల మళ్ళీ బిగుసుకొనింది.

-కయ్య దగ్గర్నించి ఏదో పని జూసుకుని యింటికి వస్తా వుండింది నీల. ఆమెతో పాటుగా ఎనిమిదేండ్ల కూతురు సరస్వతి కూడా వుండిందప్పుడు. సరస్వతి నడస్తా నడస్తా ఆగిపోయి కొంగుపట్టి లాగి, 'అమ్మా మ్మే, చెరకు -' అవడిగింది. సరస్వతి ఆగిన చోటుకు పక్కన్నే - లచ్చుములు వాళ్ల చెరకు గానుగ ఆడుతూ వుండినారు. 'దగ్గరికి పోయి ఒక బిళ్ల అడుగు. ఇస్తార' ని కూతుర్తో చెప్పింది నీల. పాపం సరస్వతి గానుగ దగ్గరికి చేరి నానస్తా నిలబడు కొనింది. అప్పుడక్కడ లచ్చుములు గానుగకు చెరకులు అందిస్తూ వుండింది. ఇరవైయ్యేండ్ల ఆమె పెద్దకొడుకు గానుగకు కట్టిన ఎద్దుల్ని అదిలిస్తూ వుండినాడు. లచ్చుములు మొగుడు చెరకుపాలు కాగే పెనము దగ్గర చేరుకొని ఎండు చెరకాకును పొయ్యిలో దూరుస్తూ వుండినాడు. లచ్చుములు కూతురు ఇద్దరు కూలి మనుషుల్తో పాటు కొడవలి చేతబట్టుకొని చెరకు ఆకును నొలుస్తూ వుండింది. గానుగ దగ్గిర వుండే యింతమందీ సరస్వతిని గమనించిన వాళ్లు కారు. సరస్వతి పసిబిడ్డ గదా. తినిపారేసే చెరక్కు ఆశిపడింది గదా. ఆ అంతమందీ బిడ్డ చేతిలో మూరడు చెరకు బిళ్లను పెట్టలేకపోయినారు. నీల పిలిచేసరికి సరస్వతి నొట్టి చేతుల్తో గానుగ దగ్గిర్నించి తిరిగొచ్చేసింది. కవళం కోసరం గడప దగ్గిర నిలబడిన కుక్క ఆశ గుంద్రాయితో తీరిపోయినట్టు అయింది సరస్వతి పరిస్థితి గూడా.

'వాళ్ల సొత్తు దగ్గిర వాళ్లు అంత కరట్టుగా వుండినప్పుడు - మన సొత్తు దగ్గిర మనం వుంటే తప్పా? మనం చేసింది పొరబాటేమీ లేద' ని నీల నిమ్మళించింది.

సిద్దమనాయుడు చింతమాను దిగి దండం పెట్టుకున్నాడు. ఇంగ ఇక్కడ నా పనైపోయింది - అన్నట్టుగా ఆయన అక్కడ నుంచి తూర్పు దిక్కుగా పోయినాడు.

నీల, సరోజ చింతకాయలన్నీ ఏరి కుప్పగా పోసేసినారు. ఇంక వాటిని పంచుకోవాల. నీలో, సరోజో కాయల్లో బాగం పెడితే వలపచ్చికానికి (పక్షపాతం) చోటు వుండవచ్చునని - ఆ ఇద్దరూ పంపకంలో చెయ్యి వెయ్యడానికి జంకుతూ వుండిపోయినారు.

ఇంతలో చంకన తట్ట పెట్టుకుని, గూని వంచుకుని నడుచుకుంటూ కయ్యాల దగ్గిరికి పోతూపోతూ కనిపించింది నారమ్మ. 'అత్తా అత్తా! పోదువురా.' అంటూ పిలిచింది సరోజ. తోడికోడాళ్లను, చింతకాయల కుప్పనూ చూసేసరికి నారమ్మకు సంగతి తెలిసి

వచ్చింది.

నారమ్మ చంకలోని తట్టను నేలపెట్టి చింతకాయల కుప్ప దగ్గరికి వస్తూ, "ఇదేమన్నా బంగారా, త్రాసు తెచ్చి కచ్చితంగా తూచేటందుకు? వీటిని మీరే చెరిసగం పంచుకోరాదా?" అనింది. ఇందుకు బదులుగా సరోజ మెల్లింగా నవ్వింది, నీల మాత్రం గమ్మనుండింది.

నారమ్మ దిక్కులేని దీనురాలు. ఒక్క అంకణం మాత్రం వుండే గుండుగుడిసెలో అన్ని నాకల్ని వుడకేసుకుని బతకతా వుండాది. ముసలితనంలో అంత సంగటి వేసేటందుకు ఆమెకు పిల్లకాయలు (బిడ్డలు) లేరు. అరవైయ్యేండ్లు దాటిన నారమ్మకు ఒక బక్కావు వుండాది. ఆమెకు కయ్యాగాలవ లేకపోవడం వల్ల ఆ ఆవుకు కసువు సంపాదించడం పెద్దగండం. వాళ్లకూ వీళ్లకూ పనిచేసి పెట్టి- వాళ్ల కయ్యల్లోని పచ్చికసువును పెరుక్కుంటూ పొట్టబోసుకుంటాది. ఆమె వొంటి మీదకి తెల్లటి రవిక వేసుకోవడం ముప్పైయ్యేండ్లకు ముందర్నే మా నేసింది.


నారమ్మ చింతకాయల కుప్పలో తట్టదూర్చి అటొక తట్ట, యిటొక తట్ట పోసింది. మొత్తం కాయల్ని చెరిసమానంగా పంచేసింది. 'ఒక కాయ తక్కువుండదు, ఒక కాయ ఎక్కువుండదు. చెరీ సమానం.' అనింది నారమ్మ. పనైపోయిన నారమ్మ కొంచెం దూరం జరిగి నడుముమీద ఒక చెయ్యి ఆనించి శబర్దం అయ్యే విదంగా గాలి వొదులుతూ నిలబడుకొనింది.

నీలా సరోజ - నారమ్మ మాట మరిచిపోయి పంచబడిన కాయల్ని తట్టల్లో నింపుకుంటూ వుండి పోయినారు.

నారమ్మకు మొకం నల్లంగా అయిపోయింది. ఆమె తట్టను నడుమున ఇరికించుకుని కదలబారింది. తోడి కోడళ్ల యిద్దరిమీదా నారమ్మకు గొంతుకాడికి కోపం కలిగింది.

'నా సవుతులాలా. చెరి మూడు తట్టల చింత కాయలు మీకు దక్కినాయిగదా. నేను దిక్కులేని దీనురాల్ని గదా. పనిమీద పోతావుండిన నన్ను అడ్డగించు కుని-నా చేత పంపకం చేయించుకున్నారు గదా. నాకు చెరొక చేటడు కాయల్ని-పోనీ దర్మంగా పెట్టి వుండినా- సమ్మచ్చరకాలం నాకు చారులోకి చింతపండు కరువు లేకుండా గడిచి వుండదా! ఆరు తట్టల చింతకాయల్లో

ఒకే దఫాలో
ఉత్తీర్ణులు కండి!
M.A.,
సెకండ్ క్లాస్‌కు పూర్తి హామీ
ALSO
M.Com., B.A., B.Com.,
PROSPECTUS Rs.5/-(MO)
SHANTHI TUTORIALS
HANUMAN PET,
VIJAYAWADA-520003




రెండు చేటల చింతకాయలు నాకిచ్చి వుంటే - మీ చేతులు పడిపోయి వుంటాయా? ఆ మాత్రం కాయలు పెట్టకపోతారా అని పంచినాను. ఈ నాయం చేస్తారని తెలిసివుంటే-మీరు తలకిందులుగా తవుప్సు చేసినా- పంచి వుందునా? ధూ, నా సవుతులు చచ్చి పాడెమీద వుండినా ఈ రెండు కండ్లతో మాడకూడదు.' నారమ్మ రోతగా కేకరూంచింది!

## 3

గుడిసెలో చింతకాయల్ని ముందర పోసుకుని, దుడ్డు కట్టెగ్ర తీసుకుని (బొప్పెలు వూడదీసేటందుకు) అదరగొడుతూ వుండాది నేల. 'దుబ్ దుబ్'మని శబర్దం వస్తావుండాది. ఆమె ఒకచేత్తో దుడ్డు కట్టితో అదర గొడుతూ, ఇంగొక చేత్తో చింతకాయల్ని- దుడ్డుకట్టె దెబ్బ తగిలే రీతిగా-ఎగదోసుకుంటూ వుండాది. ఇరుకైన ఆ ఇంట్లో ఆ రీతిగా పనిజేయడం యిబ్బందిగా వుండాది.

సరస్వతి ముసిల్దాని దగ్గిర జేరుకొని ముదిగారాలు పోతావుండాది. ఆదివారం గావడం వల్ల ఇస్కూలుకు లీవు వుండడంతో ఆర్ముగం బయట వీదుల్లో ఎక్కడో ఆట్లాడుకుంటా వుండాడు.

'మాకెక్కి చింతకాయల్ను రాల్చడమంటే సామాన్నిమా? ఆపనికి కూలోడ్ని పెట్టి వుంటే అయిదు రూపాయిలు అడిగి వుందును. మాకెక్కి రాల్చింది నా మొగుడు గదా. రెండు చేటల చింతకాయలు నా బాగానికి ఎగ్రస్టాగా వొచ్చుండాల్సింది. నారమ్మ కాయలు పంచేటప్పుడు ఈమాట అడిగి వుండాల్సింది. దానికై (సరోజకు) తెలిసుండాల. అడిగేదేంది మళ్లీ—' అనుకుంటూ నీల పనిలో మునిగిపోయింది.

ఆర్ముగం పరిగెత్తుకొని వచ్చినందువల్ల గసపోసు కుంటూ, "అమ్మా మ్మే. పెద నాయిన వేటను నరకతా వుండాడు. ఒక కేజీ కూర తేమ్మా." అనడిగినాడు.

నీల చేస్తూ వుండిన పని జోరు తగ్గించి, తల వాలు వేసుకుని ఆలోచించ సాగింది. అడిగిన పాటున అమ్మ, 'చట్టి తీసకపోయి ఒక కేజీ కూర తె-బో.' అనకపోవ డంతో ఆర్ముగం మొకం యింతైపోయింది. మ్మారు మాట్లాడకుండా ఆ పిలగాడు గడపదిగి వీదిలోకి వచ్చినాడు.

వాడికి వూళ్లో ఎక్కడా కాలు నిలవక పొట్టేలు నరికిన తావుకాడికి వచ్చి నిలబడినాడు. ఎవరో యిద్దురు మనుషులు పొట్టేలు తోలు తీసి, మెత్తమెత్తని కండలను వొక వారగా, ఎముకలను వొక వారగా వేస్తూ వుండినారు. పొట్టేలు సొంత గల్లాయన అయిన-వాడి పెదనాయన-కేశవులు నాయుడు మటుకు ఒక చిన్న బండ మీద కూర్చొని బీడీ తాగతా వుండినాడు.

ఇప్పుడక్కడ కొస్తుండిన పొట్టేలు సంవత్సరం నాటిది. ఒక శనివారం సందేళ పూట ఏదో పనిమీద కేశవులు నాయుడు బసులు పోయే రోడ్డుబాట మీదికి వచ్చినాడు. అప్పుడనంగా ఎవురో యిద్దురు మొగోళ్లు గొర్రెల్ని, పొట్టేండ్లని తిరుపతి వైపుగా (కోతకు) తోలుకుని పోతూ వుండినారు. ఆ గొర్రెల మందతో పాటుగా వొక గొర్రిపిల్ల నడవలేక పోతుండడంతో- వాళ్లల్లో ఒక మనిషి దాన్ని బుజాన వేసుకుని పోతూ వుండినాడు. అప్పుడు కేశవులు నాయుడు, 'ఆ పిల్లను నాకిస్తారా? (నా) వెంట మేపుకుంటాను.' అనడిగి నాడు. 'బేరం కుదిరితే ఇస్తామన్నాడు. ఇరవై రూపాయ లకు ఆ పొట్టేలు పిల్లను కొనేసినాడు. అది పచ్చి కసువు తిని, ఒక్కో సంగటి పిడచను నాకినాకి పిల్ల తేరు కొనింది. బాగా షెరిగి పెద్దదయింది.

(మిగతా వచ్చే వారం)